# నేతయ్యా జిందాబాద్!

సరసి

**''ఇదిగో...నేనలా ఆమరణ నిరాహార దీక్షకెళ్ళొస్తా...తలు పేసుకో''**
**''అలాగే, నిమ్మరసం ఎన్నింటికి పంపించాలీ?'' ''ఓ గంట పోయాక డ్రైవర్ని పంపిస్తా. పంచదారెయ్యకు ఉప్పెయ్యి''**

***

ముందొక కారు, వెనకొక కారు. మధ్య కారులో దిగేడు నేతయ్య. అప్పటికే పొట్టి శ్రీరాములు గారి విగ్రహం కింద టెంటులో కూర్చున్న కార్యకర్తలందరూ ఒక్కసారి ''నేతయ్యా జిందాబాద్, నేతయ్యా జిందాబాద్'' అంటూ కారుని చుట్టుముట్టేరు. ఆయనను టెంటులోకి తీసుకెళ్ళి, తెల్ల పరుపు మీద కూర్చోబెట్టి చుట్టూ దిళ్ళు పెట్టారు. అందరూ తలో దండా వేశారు ఆయన మెడలో. టీవీలూ, పత్రికల వాళ్ళ కెమేరాల ఫ్లాషు తళుక్కుల మధ్య దరహాసం చేస్తూ నేతయ్య చేతి వాచీ చూసుకున్నారు. ''టైమయినట్టుంది'' అని ఆయన అనగానే ''అవును సార్, దీక్ష ప్రారంభించండి'' అన్నాడొకాయన.

''నేటి ఈ స్వార్థపూరిత సమాజంలో పేదల కోసమే జీవిస్తూ, వారి అభ్యుదయమే పరమావధిగా భావిస్తూ, తన జీవితాన్ని తృణప్రాయంగా భావిస్తున్న మన ప్రియతమ నేతయ్య ఈ రోజు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నారు. ప్రభుత్వం మన డిమాండ్సును అంగీకరించేంత వరకూ వీరి దీక్ష కొనసాగుతుంది. నేతయ్య గారికీ'' అంటూ చీఫ్ కార్యకర్త నినాదం ఇచ్చాడు. చుట్టూ ఉన్న కార్యకర్తలు దిక్కులు పిక్కటిల్లేలా 'జిందాబాద్' చేశారు. నమస్కారం చేసి కూర్చున్నాడు నేత.

ఒకాయన మైకందుకున్నాడు.



''మిత్రులారా, మన నేతయ్య గారి దీక్షాదక్షతల గురించి ఇప్పుడు కొత్తగా చెప్పాల్సింది ఏమీ లేదు. గతంలో వీరెన్నో ఆమరణ నిరాహార దీక్షలు, రిలే ఆమరణ నిరాహార దీక్షలూ చేసి ఘనకీర్తి సాధించారు. ఈనాడు ఈ దీక్షకు కారణం ఏమిటో మీకు తెలియంది కాదు. దేశంలో ఉండే పేద లందరి దారిద్ర్యం తొలగిపోయి, వారందరూ అష్టై శ్వర్యాలతో తులతూగాలన్నదే మన డిమాండు. ప్రభుత్వం అది నెరవేర్చి, అమలు పరిచేవరకూ ఈ దీక్ష కొనసాగుతుంది''

నేతయ్య కంగు తిన్నాడు. ''ఏంటయ్యా వాళ్ల దరిద్రం తీరేంత వరకూనా?''

''అదే సార్, అందుకు ప్రభుత్వం హామీ ఇచ్చేవ రకూ'' సవరణ చేశాడు చీఫ్. కార్యకర్తలందరూ కర తాళధ్వనులు చేశారు.

శిబిరం ముందు బ్లాక్ బోర్డు పక్కనే స్టూలు వేసుక్కూర్చుని చాక్‌పీసుతో సిద్ధంగా ఉన్నాడొక కార్యకర్త. తర్వాత 1 నిమిషం, 2 నిమిషాలు, 3 నిమిషాలు అంటూ ప్రతి నిమిషం చెరిపి రాస్తూ, దీక్షా సమయాన్ని ప్రదర్శిస్తున్నాడు.

పది నిమిషాలు గడిచింది. ఓ కార్యకర్త కప్పులో వేడి వేడి కాఫీ అందించాడు నేతయ్యకి. ఆయన ఊదుకుంటూ చప్పరిస్తున్నాడు. అది చూసిన చీఫ్ కార్యకర్త ఆయన వైపు దూసుకొ చ్చాడు. ''ఏంటి సార్ ఇది నిరాహార దీక్షలో కాఫీ ఏంటీ?'' అన్నాడు. ''పొద్దున్న పొద్దునే మందు తాగితే బావుండదు కదా మరీ!'' అన్నాడు నేత య్య. ''చాల్లెండి. నిరాహార దీక్షలో ఆహారం ఇలా పబ్లిగ్గా... ఇది ఆహారం కాదయ్యా నాయనా. కేవలం పానీయం. ఆహార పానీయాలంటారు. ఆ రెండూ వేరు వేరు కదా. అయినా ప్రతి సారీ తాగు తున్నానుగా? ఇప్పుడే కొత్తగా కొంపలంటుకుపో యినట్టు కేకలు పెడుతున్నావేంటీ?'' ఆశ్చర్య పోతూ అడిగేడు నేతయ్య. చాల్లెండి సార్. అవతల టీవీ వాళ్ళున్నారు, వాళ్ళింతుంటే అంత చేస్తారు'' అంటూ చేతిలోంచి కప్పు లాక్కుని టెంటు వెనక్కి వెళ్ళిపోయాడు చీఫ్. ''ఇలా అయితే ఇక మీదట ఆమరణ నిరాహార దీక్షలు చెయ్యడం నా వల్ల కాదు. ఆ!'' చిరాకు పడ్డాడు నేతయ్య. పక్కనున్న కార్యకర్తలు ఆయన్ను గెడ్డం పట్టుకుని సముదా యించారు.


ఇంతలో చెకోడీల వాడొకడు జంగిడీతో సహా శిబిరం వైపొచ్చి ''చెకోడీలోయ్, వేడి వేడి నేతి చెకో డీలూ'' అంటూ అరవసాగేడు. నేతయ్య పక్కనే కూర్చున్న ఒక సుశిక్షితుడైన కార్యకర్త లేచి, మెల్లగా చేకోడీల వాడిని శిబిరం వెనక్కు తీసుకుపోయి, యాభై కాగితం చేతిలో పెట్టి మొత్తం చెకోడీలన్నీ ఒళ్ళో పోయించేసుకున్నాడు.

ఈలోగా నేతయ్య దీక్షకు వత్తాసు పలికే రాజ కీయ పార్టీల వాళ్ళు నాలుగు కార్లల్లో హడావుడిగా దిగేరు. నమస్కారాలు చేస్తూ నేతయ్యని సమీపించి చేతులూపేస్తూ, అభినందనలు తెలియజేశారు. 'పేదల కోసం ప్రాణత్యాగానికి కూడా సిద్ధ పడ్డ నేత లెవరున్నారండీ, ఈ రోజుల్లో, అన్నన్నా!' అని ముక్కుల మీద వేళ్ళేసుకుని, వేనోళ్ళ కొనియాడేరు. ప్రభుత్వం దిమ్మ ఈ దెబ్బతో తిరుగుతుందని, చచ్చినా దీక్ష విరమించవద్దని సలహా ఇచ్చారు. టీవీ వాళ్ళందరూ ఫొటోలు తీసుకునేంత వరకూ నేత య్యను కావిలించుకుని, తర్వాత కార్లెక్కేశారు.

ముప్పావు గంట గడిచింది. నేత నీరసపడిపో యాడు. ఒకాయన బరువు చూసే మిషన్ తెచ్చి నేత ముందు పెట్టాడు. నలుగురు కార్యకర్తలు నీర సంతో వాలిపోతున్న నేతయ్యను కష్టం మీద దాని పైన నిలబెట్టేరు. ''చూశారా మూడు కేజీలు తగ్గిపో యారు'' గట్టిగా కేక పెట్టాడొక కార్యకర్త ఉత్సా హంగా. నేతయ్యను మెల్లగా పరుపు మీద పడుకో బెట్టి, అప్పటికే సిద్ధంగా ఉంచుకున్న డాక్టరు చేత బి.పి. చెక్ చేయించారు. చీఫ్ కార్యకర్తతో డాక్టరు రహస్యంగా చెవిలో చెప్పాడు. ''బీపీ భేషుగ్గా వుంది. మరో యాభై ఏళ్ళ కంటే బతకడం కష్టం'' అంటూ చిన్నగా కామిడీ నవ్వొకటి నవ్వి, మళ్ళీ సీరి యస్ ఫేస్ పెట్టేసి ''ప్రెస్సు వాళ్ళకి మీరు చెప్పమ న్నట్టే చెబుతాలెండి'' అంటూ పక్కకి తప్పుకు న్నాడు.

''ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి. ఆమరణ నిరాహార దీక్ష పట్టి గంట ముగుస్తున్నా ఎటువంటి స్పందనా చూపించని ఈ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పేదల కోసం పోరాడుతున్న మా ప్రియతమ నేతయ్యకి ఏదైనా జరిగితే మేం చూస్తూ ఊరుకోము. ప్రచండ సింహాల్లా పెల్లుబికి, ప్రజ్వరిల్లి బడబాగ్ని జ్వాలల కోరల్లో...కోరల్లో...'' అంటూ ఎలా ముగించాలో తెలియక ప్రసంగ వేదన పడుతున్న ఆ కార్యకర్తని రక్షించి, అతని చేతి లోంచి మైకు లాక్కున్నాడొక రక్షకుడు.

నేతయ్య సెల్‌ఫోన్ మోగింది. ''బీరకాయ కూరా, ములక్కాడ పులుసూ పెట్టాను. చాలా, పప్పు కూడా చెయ్యాలా?'' అడిగింది వాళ్ళావిడ



# కప్పలతో నందమూరి తిప్పలు

నందమూరి తారక రామారావు 1975లో స్వంత చిత్రం వేములవాడ భీమకవి సినిమా తీశారు. అందులో ఒక సన్నివేశంలో అన్నమంతా సున్నమయి, అప్పాలన్నీ కప్పలయ్యే సందర్భం వుంటుంది. ఆ సన్నివేశానికి దరిదాపు నూరు కప్పలు కావలసి వచ్చింది. అప్పటికాయన హైద రాబాదు వాసి కాలేదు. షూటింగ్ పనిమీద హైదరాబాదు వెళ్లినప్పుడు అక్కడ కప్పల గురించి వాకబు చేశారు. మూడు సైజుల్లో దొరుకుతాయని వివరాలు చెప్పారు అక్కడివాళ్లు. అన్నిటికన్నా పెద్ద సైజే కావాలన్నారు అన్నగారు. అలాగే తీసుకొచ్చారు వాళ్లు. మద్రాసు తిరిగివస్తూ తనతో పాటు వాటిని కూడా ఒక బుట్టలోపెట్టి వెంట తెచ్చారు నందమూరి. వాటి కొనుగోలు ధర కన్నా విమాన ప్రయాణ చార్జీలే ఎక్కువ అయ్యాయి. షూటింగునాడు ఆ బుట్ట విప్పగానే ఎక్కడి కప్పలు అక్కడ గెంతుకుంటూ వెళ్లిపో యాయి. సెట్లోని వారంతా నాలుగుమూలలకు పరుగెత్తి వాటిని మళ్లీ పట్టుకువచ్చారు. వాటి కాళ్లకు తాళ్లు కట్టి కదలకుండా చేసి షూటింగ్ అయ్యిందనిపించారు. తరువాత వాటిని ఏం చెయ్యాలి? మద్రాసు దగ్గరలోనేవున్న చెంబరం బాక్కం సరస్సులో వాటిని భద్రంగా వదిలి వచ్చారు అన్నగారి సిబ్బంది.



ఇంటి నుంచి. "చెయ్యవే బాబూ, కడుపు నకనక లాడిపోతోంది. అన్నట్టు నిమ్మరసం పంపించావా?" నేతయ్య అడిగేడు నీరసంగా. "ఆ ఇందాకే పంపా ఫ్లాస్కులో పోసి" అంది శ్రీమతి.

ఇంతలో "ఏవండీ ఇదేవన్నా బావుందా?" అంటూ ఒకాయనొచ్చి చీఫ్‌ని నిలదీయసాగేడు. "ప్రతిసారీ నిరాహార దీక్ష చేసే వాళ్ళకి భోజనాలూ, కాఫీ టిఫిన్లకి నాకే ఇచ్చేవారు క్యాటరింగ్ ఆర్డరు. గత పదేళ్ళ మట్టీ నేనే కదా ఎక్కడ శిబిరం వేసినా ఫుడ్ సప్లయి చేస్తున్నదీ? అలాంటిది ఈసారి నన్ను తప్పించడం ఏవన్నా బావుందా?" అన్నాడు ఆవేశంగా.

"మెల్లగా మాట్టాడవయ్యా బాబూ, అవతల టీవీ వాళ్ళున్నారు. అసలు జరిగిందేంటంటే, ప్రతి సారీ కనీసం పదిమంది దాకా దీక్షలు పట్టేవాళ్ళు. పెళ్ళిళ్ళ సీజను కావడంతో ఎవరూ దిగలేదు. సారొక్కడే. ఆయన కోసం ప్రత్యేకంగా ఎవరికీ కేటరింగ్ కాంట్రాక్టు ఇవ్వలా, ఇంట్లోనే వండిస్తున్నాం. నువ్వేం వర్రీ కాకు. ఎలక్షన్లకి ముందు ఎట్టాగూ దీక్షలు పడతాంగా. భోజనాలు బావుండాలి గానీ వందమంది దాకా కూచోరా దీక్షకీ? అప్పుడెలాగూ నీకే ఆర్డరూ? అలాగే, నీ నుంచి కూడా కొంత ప్రోత్సాహం ఉండాలి కదా" అన్నాడు చీఫ్ ఓ కన్నుమూసి, వెకిలిగా. "జేబులోంచి ఐదొందల నోటు తీసి అతని చేతిలో కుక్కి, మొహం ఇలా పెట్టుకుని వెళ్ళిపోయాడు కేటరింగాయన.

ఈలోగా, చెకోడీలు చప్పుడు కాకుండా ఉండటానికి నీళ్ళలో నానేసి ఒక్కొక్కటి గుట్టు చప్పుడు కాకుండా నేతయ్యకి అందించసాగేడు పక్కనున్న కార్యకర్త. పాతిక దాకా చప్పరించేసి, నీళ్ళుతాగి "బ్రేవ్" అన్నాడు నేతయ్య. ఆ శబ్దం విని చీఫ్ కొర కొర చూశాడు ఆయన వంక.

అదేం పట్టించుకోకుండా నేతయ్య చేతి వాచీ వైపు చూసుకుని, ఇంకా ఎంత సేపన్నట్టు మొహం చిట్లించాడు. చీఫ్ ముందుకు వంగి "ఇంకో అర గంట ఉండగలరా? ప్లీజ్. అరగంటంటే ఎంతా పది నిమిషాల్లో అయిపోతుంది" అన్నాడు నవ్వుతూ. "వేళాకోళంగా ఉన్నట్టుందే నీకూ? ఇక్కడ కూచుంటే తెలుస్తుంది ఎలా కాల్తోందో" అన్నాడు నేతయ్య. నోట్లో దంతాల వెనక్క దాంకున్న మెత్తటి చెకోడీల పిండిని చూపుడు వేలితో బయటకు లాగి, నాలుక మీద రాసుకుంటూ.

చీఫ్ చిటికేశాడు. ఇందాకటి కార్యకర్త మళ్ళీ వెయింగ్ మిషన్ తెచ్చి నేత ముందు పెట్టాడు. కార్యకర్తలు మళ్ళీ సాయం పట్టి నేతయ్యను దాని మీద నిలబెట్టి చూశారు. "ఇదేంటీ రెండు కేజీలు పెరిగేరూ?" అనబోతున్న కార్యకర్త నోటిని చటుక్కున నొక్కేసి, "మరో రెండు కేజీలు తగ్గిపోయారా? శివ శివా!" అంటూ ఓ చెయ్యి పైకెత్తి ఓవరేక్షన్ చేశాడు చీఫ్. అతడి కేకకి ఉలిక్కిపడిన ప్రెస్ వాళ్ళు ఏం జరిగిందోనని పరుగులు పెడుతూ వచ్చి, అయనను చుట్టుముట్టేరు. "దారుణం!! ఇలాగైతే మన నేత మనకు దక్కడం అసంభవం. ప్రభుత్వ మొండి వైఖరికి మన నేతను మనం బలిపెట్టలేం. పేదల అభ్యున్నతికి పాటుపడుతూ, భవిష్యత్తులో మరిన్ని ఆమరణ నిరాహార దీక్షలు చేయవలసిన మన నేతను ఇలా అమానుషంగా మనమే చంపుకుంటామా? ఎట్టాగైనా కాపాడుకోవాలి. రండి. ఉత్తుంగ తరంగాల్లా కదలి రండి" అంటూ హేండ్ మైక్ తీసుకుని గట్టిగా కేకలు పెట్టాడు చీఫ్.

అంతవరకూ టెంటు వెనకాల కుర్చీలో, ఉత్తరాది నేత గెటప్పులో మేకప్పు వేసుకుని, కునికిపాట్లు పడుతున్న ఓ వ్యక్తిని లేపి టెంటులోపలికి తీసుకొచ్చారు. "సార్, మన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మన నాయకులు వీరిని ప్రతినిధిగా పంపించారట సార్. ఇప్పుడే వస్తున్నారు ఫ్లైట్ దిగి!" అన్నాడొక కార్యకర్త మొహం అంతా నవ్వు నింపుకుని. వేషంలో ఉన్న వ్యక్తి జేబులోంచి కాగితం తీసి రహస్యంగా అందులోని అక్షరాల్ని మళ్ళీ మననం చేసుకుని నలిపి జేబులో పెట్టేసుకుని, తెలుగురాని వాడిలా యాక్సెంటు మారుస్తూ అన్నాడు.


"ప్రభుత్వం మొండి వైఖరికి విలువైన మీ జీవితాల్ని బలి పెట్టకండి. త్యాగమయమైన మీదీ జీవితం పార్టీకీ ముఖ్యం. దయచేసి దీక్షా విరమించండి" అని.

వెంటనే డ్రైవరు ఫ్లాస్కులోంచి నిమ్మరసం తీసి ఆయన చేతికిచ్చాడు. ఆయన దాన్ని నేతయ్యకు అందించాడు. "మా అధిష్ఠానం చెప్పబట్టి, దీక్ష విరమిస్తున్నా, లేకపోతేనా..." అంటూ నేతయ్య చటుక్కున గ్లాసందుకుని పుటుకూ పుటుకూ గుటకలు వేస్తూ మొత్తం ఖాళీ చేసేసి, త్రేన్చాడు. "ఉప్పు కాస్త తక్కువైంది కదా సార్?" అనేసి నాలిక్కరుచుకున్నాడు డ్రైవరు.

"లేవండి లేచి, పొట్టి శ్రీరాములుగారి ఆశీర్వాదం తీసుకుందాం. ఇది మన నైతిక విజయం" అని చీఫ్ అనగానే, "మన ప్రియతమ నేతయ్యా జిందాబాద్. ఆదర్శమూర్తి జిందాబాద్." అంటూ నినాదాలు చేస్తూ టెంటులోంచి అందరూ బయటకు వచ్చి శ్రీరాములు గారి విగ్రహానికి నమస్కారం చెయ్యబోయేరు.

శ్రీరాములుగారు లేరక్కడ! దిమ్మ ఖాళీగా ఉంది!! "ఆయనా సార్? నా కోసం ఎవరూ ఎత్కక్కండని సెప్పి, ఇదిగో ఇప్పుడే దిగెల్లిపోయారండి" అన్నాడు. ఆ పక్కనే కూర్చుని చిల్లర డబ్బులు లెక్కెట్టుకుంటున్న చెకోడీలవాడు.

★



## అక్కినేని - ఆరోగ్యం

అక్కినేని ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. పరిశ్రమకు వచ్చిన కొత్తల్లో ఆయన *136*, తరువాత *138* పౌన్లు బరువు వుండేవారు. అది మరీ తక్కువని దుక్కిపాటి మధుసూదనరావు కోప్పడటంతో కాస్త తిండి పెంచి *144* పౌన్లు చేశారు. దాదాపు ముప్ఫయి సంవత్సరాలు ఆయన ఇదే బరువును కాపాడుకు రావడం చాలా విశేషం కదూ?

